బీఆర్ఎస్ బలోపేతానికి కృషి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

దీక్షా దివస్ కార్యక్రమానికి తరలివెళ్లిన పార్టీ నేతలు, కార్యకర్తలు

మల్కాజిగిరి చౌరస్తాలో దీక్షా దివస్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

ఎమ్మెల్యే బండారితో కలిసి దీక్షా దివస్‌కు తరలివెళుతున్న చిలుకానగర్ కార్పొరేటర్ గీతాప్రవీణ్, నేతలు

మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన దిక్షా దివస్ కార్యక్రమానికి వెళుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, పార్టీ నేతలు

మల్కాజిగిరి, నవంబర్ 29: బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన దీక్షా దివస్‌ను పురస్కరించుకుని జేఏసీ అధ్యక్షుడు వెంకన్న ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ క్షీరాభిషేకం చేసి ర్యాలీని ప్రారంభించారు. అదే విధంగా అల్వాల్ సర్కిల్‌లో దీక్షా దివస్ ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ త్యాగాలను ప్రజలు ఎప్పుడూ మరువరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుపరచడంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సునీతారాముయాదవ్, మీనాఉపేందర్‌రెడ్డి, శాంతిశ్రీనివాస్‌రెడ్డి, సబితాకిశోర్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, జేఏసీ అధ్యక్షుడు వెంకన్న, పరశురాం రెడ్డి, అంజయ్య, బాబురావు, ఉపేందర్, సతీష్, నర్సింగ్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గం నుంచి..

ఉప్పల్‌జోన్ బృందం : ఉప్పల్ నియోజకవర్గం నుంచి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని గండిమైసమ్మ ప్రాంతంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమానికి నేతలు, కార్యకర్తలు శుక్రవారం భారీగా తరలివెళ్లారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాప్రా ఏఎస్‌రావునగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ర్యాలీగా తరలివెళ్లారు. నాచారం నుంచి కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు, తెలంగాణవాదులు కార్యక్రమానికి వెళ్లారు. అదేవిధంగా చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, హెచ్‌బీకాలనీ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, ఏఎస్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో దీక్షా దివస్‌కు తరలివెళ్లారు.

మేడ్చల్‌లో..

ఘట్‌కేసర్ రూరల్ : కేసీఆర్ మలిదశ ఉద్యమంతోనే తెలంగాణ ప్రజల కల సాకారమైందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం టోల్‌ప్లాజా నుంచి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయం వరకు నిర్వహించే భారీ ర్యాలీని మల్లారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.

దుండిగల్‌లో..

మేడ్చల్ : దుండిగల్‌లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన దీక్షా దివస్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ మండలాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల నుంచి పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు ర్యాలీగా బయల్దేరి వెళ్లారు. మేడ్చల్ మండలం నుంచి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, కౌన్సిలర్లు, నాయకులు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

కీసర : దీక్షా దివస్ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు శుక్రవారం తరలివెళ్లారు. మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ పంచాయతీ సభ్యులు, అనుబంధ కమిటీలకు చెందిన నేతలు తరలివెళ్లారు.

బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యాలయం వద్ద..

దుండిగల్‌లో జరిగిన దీక్షా దివస్ వేదిక వద్ద మేడ్చల్ మండల బీఆర్ఎస్ నేతలు

దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి స్థానిక బీఆర్ఎస్ నేతలు

కార్యక్రమంలో పాల్గొన్న మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ జెర్రి పోతుల ప్రభుదాస్, తదితరులు

నాచారం నుంచి తరలివెళ్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్, కార్యకర్తలు, నేతలు

మేడ్చల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన దీక్షాదివస్ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ బోడుప్పల్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, జంట కార్పొరేషన్ల కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు.

- బోడుప్పల్, నవంబర్29

కుత్బుల్లాపూర్ గండి మైసమ్మ ప్రాంతంలో ఏర్పాటు చేసిన దీక్షా దివస్ కార్యక్రమానికి ఏఎస్‌రావునగర్ డివిజన్‌దలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో బయలుదేరి వెళ్లిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పాల్గొన్న కార్పొరేటర్లు జే.ప్రభుదాస్, దేవేందర్‌రెడ్డి, శాంతి సాయిజెన్‌శేఖర్, గీతా ప్రవీణ్‌ముదిరాజ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్తరామారావు, జి.శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, వివిధ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యర్తలు, మహిళా నాయకులు

-కాప్రా

దుండిగల్‌లో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి బీఆర్ఎస్ శామీర్‌పేట మండల అధ్యక్షులు మోహన్‌రెడ్డి, మల్లేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులు సతీశ్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్యాయాదవ్, డైరెక్టర్లు భూమిరెడ్డి, నరేందర్‌రెడ్డి, నర్సింహులు, మాజీ జడ్పీటీసీ అనితలాలయ్య, మాజీ సర్పంచ్‌లు కుమార్‌యాదవ్, హరిమోహన్‌రెడ్డి, నాయకులు మురళిచారి, మందస్వామి, జగదీశ్‌గౌడ్, రమేశ్, వెంకటేశ్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్, గోపి, కృష్ణారెడ్డి తరలివెళ్లారు.

- శామీర్‌పేట, నవంబర్ 29

లింగ నిర్ధారణ నేరం

డీఎంహెచ్‌వో రఘునాథ స్వామి

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రఘునాథ స్వామి

మేడ్చల్, నవంబర్ 29 : లింగ నిర్ధారణ నేరమని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని డయాగ్నస్టిక్ కేంద్రాలను వైద్య ఆరోగ్య శాఖ అధికారి రఘునాథ స్వామి హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి సలహా సంఘం సమావేశం వైర్మన్ డీఎంహెచ్‌వో రఘునాథ స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న డయాగ్నస్టిక్ కేంద్రాలు నిబంధనలను పాటించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని తెలిపారు. ప్రైవేట్ హెల్త్ ఫెసిలిటీలో ఇప్పటి వరకు నమోదు కాని సౌకర్యాలలో లింగ నిర్ధారణ నిర్వహించడం లేదా సాయం చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఆడ, మగ ఎంపిక నిషేధమని తెలిపారు. చట్టంలో పేర్కొన్న వాటి కోసం కాకుండా ఇతర ప్రయోజనాల కోసం లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో అల్ట్రా సౌండ్ సోనోగ్రఫి కేంద్రాలు, జన్యు సలహా కేంద్రాలు, జన్యు ప్రయోగశాలలు, ఇమేజింగ్ కేంద్రాల స్థాపన కోసం దరఖాస్తు చేసుకున్న కొత్త సంస్థల ఆమోదం, ఇప్పటి వరకు ఉన్న కేంద్రాల పునరుద్ధరణపై చర్చించారు. సమావేశంలో వైద్యాధికారులు గురుభార్గవ్ (శిశు వైద్యుడు) డాక్టర్ స్వర్ణలత(గైనకాలజిస్టు), డి.స్వర్ణలత(జన్యు శాస్త్రవేత్త), హైమావతి(ఎన్జీవో సభ్యురాలు) పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

శామీర్‌పేట, నవంబర్ 29 : గంజాయి తరలిస్తున్న ఇద్దరిని శామీర్‌పేట పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... శామీర్‌పేటలో శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో అటుగా బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు పోలీసులు చూసి వెను తిరిగి వెళ్లే ప్రయత్నం చేశారు. దీన్ని గుర్తించిన పోలీసులు అప్రమత్తమై వెంటనే వారిని పట్టుకుని, బ్యాగులను తనిఖీ చేశారు. అందులో ఆరు కిలోల ఎండు గంజాయి లభించింది. పోలీసుల విచారణలో ఆ ఇద్దరిలో ఒకరు ఒడిశాకు చెందిన రాజు శీల్, తుర్కంపల్లికి చెందిన షేక్ సైదులుగా గుర్తించారు. ఒడిశాలో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, సైదులతో కలిసి ఇక్కడ ఎక్కువ ధరకు అమ్ముతున్నట్టు వెల్లడైంది. తనిఖీల్లో డీఐ గంగాధర్, ఎస్సై దాశరథి, సిబ్బంది పాల్గొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

శామీర్‌పేట, నవంబర్ 29 : డిసెంబర్ 1న నిర్వహించనున్న వీఆర్‌వోల ఆత్మీయ సమ్మేళనానికి తరళివచ్చి జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు గరికె ఉపేంద్ర రావు పిలుపునిచ్చారు. తూంకుంట మున్సిపాలిటీలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 1న మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపాలిటీలోని మొగుళ్ల వెంకట్‌రెడ్డి గార్డెన్స్‌లో వీఆర్‌వోల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళనానికి పెద్ద ఎత్తున వీఆర్‌వోలు తరలిరావాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీ.మోహన్, జిల్లా అధ్యక్షుడు దేశ్‌పాండే ప్రకాశ్‌రావు, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మాణిక్యం, జిల్లా బాధ్యులు సత్యం, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు టీఎంఎం కిషోర్‌కుమార్, నాయకులు గణేశ్, లక్ష్మణరాజు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

శామీర్‌పేట, నవంబర్ 29 : విద్యార్థులు ఉన్నత చదువుల దిశగా ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను నేర్చుకోవాలని మేడ్చల్ జిల్లా తెలంగాణ మ్యాథ్స్ ఫోరం అధ్యక్షుడు రాజు అన్నారు. తూంకుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మేడ్చల్ జిల్లా తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి గణితం ట్యాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్నత ట్యాలెంట్‌ను గుర్తించి ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేయాలన్నారు. అనంతరం శామీర్‌పేట మండలంలోని శామీర్‌పేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని శృతి ప్రథమ స్థానం, ప్రవళ్లిక ద్వితీయ, సాయిహర్షిత తృతీయ, దేవరయాంజాల్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని మేఘన తృతీయ స్థానం, మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన సత్యశ్రీ(తెలుగు), అలేఖ్య(ఇంగ్లిష్) ప్రథమ, వై.అమ్ములు(తెలుగు), తేజశ్విని(ఇంగ్లిష్) ద్వితీయ, సోని తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో శామీర్‌పేట మండల మ్యాథ్స్ ఫోరం అధ్యక్షులు రజిని, గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, స్రవంతి, పాఠశాల ఇన్‌చార్జి ఉపాధ్యాయురాలు నాగశారద, తిరుమలేశ్, విద్యార్థులు, విజేతలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న మేడ్చల్ జిల్లా తెలంగాణ మ్యాథ్స్ ఫోరం అధ్యక్షుడు రాజు, మండల అధ్యక్షురాలు రజిని

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

మల్లాపూర్ : విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని కార్పొరేటర్ జె. ప్రభుదాస్ అన్నారు. శుక్రవారం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ తిరుమలనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జన్య ఫౌండేషన్, గ్లాండ్ ఫార్మా ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన సైన్స్, మ్యాథ్స్ విభాగాల్లో, రంగోలి, ఎగ్జిబిషన్ కాంపిటిషన్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆయన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు జానకికుమారి, మాధవి, కృష్ణమూర్తి, పద్మ, కవిత, దేవి, శ్రీలక్ష్మి, అనిత పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

కీసర, నవంబర్ 29: తెలంగాణ గణిత ఫోరం మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల్లో గణిత సామర్థ్యాలను వెలికి తీసేందుకు ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలస్థాయిలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ పోటీలను నిర్వహించారు. ఈ పరీక్షలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి ఇందిర, గౌరవ అధ్యక్షుడు గోవింద్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బోడుప్పల్, నవంబర్ 29: బీఆర్ఎస్ హయాంలో పీర్జాదిగూడ నగరపాలక సంస్థ గణనీయంగా అభివృద్ధి సాధించిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. నగరపరిధిలోని 4,9,19,21,26 డివిజన్లలో రూ.2,25కోట్లతో నిర్మించనున్న సీసీరోడ్లు, డ్రైనేజీ పనులకు శుక్రవారం మేయర్ అమర్‌సింగ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కమిషనర్ రఘు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్, డిప్యూటీ మేయర్ శివకుమార్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి, నాయకులు దయాకర్ రెడ్డి, డీఈ సాయినాథ్, స్థానిక కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకు ఆర్ఆర్‌టీ ఏర్పాటు

అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్, నవంబర్ 29 : ప్రజా ఆరోగ్య పరిరక్షణకు రాపిడ్ రెస్పాన్స్ టీం(ఆర్ఆర్‌టీ) ఏర్పాటు చేయనున్నట్టు అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలిపారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆహార విషపూరిత ఘటనల నేపథ్యంలో ప్రజా ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆహార భద్రతా, ప్రమాణాల సంస్థ(ఎఫ్ఎస్ఎస్ఏఐ) ప్రతిపాదించిన ఫుడ్ సేఫ్టీ ఎమర్జెన్సీ(ఎఫ్ఎస్ఈఆర్) వ్యవస్థ అమలుపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఆర్‌టీ ఏర్పాటు ద్వారా ఆహార విషపూరిత ఘటనల నిర్మూలనే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఆహార భద్రత విషయంలో సంబంధిత అధికారుల సమన్వయం అవసరమని, రాపిడ్ రెస్పాన్స్ టీం సమావేశాన్ని ఏర్పాటు చేసి, వ్యూహాలను రూపొందించాలని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

రాపిడ్ రెస్పాన్స్ టీం

అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి నాయకత్వంలో రాపిడ్ రెస్పాన్స్ టీంను ఏర్పాటు చేశారు. సభ్యులుగా రఘునాథ స్వామి(డీఎంహెచ్‌వో), జగన్నాథం(ఆహార భద్రత అధికారి), సునీత(డీసీహెచ్ఎస్), విజయకుమారి(డీఈవో), రజనీకాంత్(గురుకుల పాఠశాలల జిల్లా కమిషన్), వినోద్ కుమార్(సామాజిక సంక్షేమ, గిరిజన విభాగం ప్రతినిధి), మల్లీశ్వరీ(ఆహార భద్రతా అధికారి)ని ఎంపిక చేశారు.

కల్తీ ఆహారంపై చర్యలు తీసుకోవాలి

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 29: కాంగ్రెస్ పాలనలో బడి పిల్లల బతుకులకు భరోసా లేకుండా పోయిందని మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో విద్యార్థులు కలుషిత ఆహారం తిని చనిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవటంతో శుక్రవారం తెలుగు సంక్షేమ భవన్ ముట్టడికి విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో సుదర్శన్‌రెడ్డిని ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లలో కల్తీ ఆహారంపై చర్యలు తీసుకుని విద్యార్థుల బతుకులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకుడు మశ్చేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి తదితరులు

అవినీతిపై ప్రశ్నిస్తే అవమానపరిచారు..

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 29: ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డిని అవినీతిపై ప్రశ్నిస్తే అవమానపరిచి అవతలికి పొమ్మన్నాడని ఆ సంఘం డైరెక్టర్, బీఆర్ఎస్ మండల నాయకుడు చందుపట్ల ధర్మారెడ్డి ఆరోపించారు. ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మాట్లాడుతూ సహకార సంఘం ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో సంఘంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ప్రశ్నించగా చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అందరి ముందు అవమానపరిచి అవతలికి వెళ్లి పొమ్మన్నాడన్నారు. ఎక్కువ మాట్లాడితే పోలీసులతో కొట్టిస్తానని హెచ్చరించాడని ఆరోపించారు. సహకార సంఘం నిధులను దుర్వినియోగం చేయటాన్ని ప్రశ్నించకుండా ఎలా ఉంటామని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం చైర్మన్‌తో తనకు ప్రాణహాని ఉందని, తనకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. అధికార పార్టీ నాయకుడిగా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు.

ప్రతి మొక్కనూ సంరక్షించాలి

నాటిన మొక్కల వద్ద డీఐ గంగాధర్, ఎస్ఐ హారిక

శామీర్‌పేట, నవంబర్ 29 : నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని శామీర్‌పేట డీఐ గంగాధర్ అన్నారు. మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడ గ్రామ పరిధిలోని నిక్మార్ క్యాంపస్‌లో యునైటెడ్ వే ఎన్‌జీవో సంస్థ-డెలాయిట్ కంపెనీ ఉద్యోగులు సంయుక్తంగా 10 వేలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐ మాట్లాడుతూ ప్రకృతి సంపదను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మొక్కలను విరివిగా నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ హారిక, యునైటెడ్ వే ఎన్‌జీవో సంస్థ-డెలాయిట్ కంపెనీ ఉద్యోగులు, నిక్మార్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

కీసర, నవంబర్ 29: డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థులు శ్రమించాలని కీసర సీఐ వెంకటయ్య తెలిపారు. కీసర మండలం గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిరోధకం, మహిళల భద్రత, డ్రగ్స్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రధానంగా విద్యార్థులు డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, ఏవో రణదీప్, హెచ్‌వోడీ ఆంజనేయులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెరువులో అక్రమంగా మట్టి పూడ్చివేత

పట్టించుకోని అధికార యంత్రాంగం

హైడ్రాకు ఫిర్యాదు చేసిన నేతలు

కీసర, నవంబర్ 25: దాయరకుంటలో మట్టిని పూడ్చి ఆ కుంటను ఏకంగా రైతుపొలంలోకి కలిపేసుకుంటున్నారని ఈ విషయంలో అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ఆ గ్రామానికి చెందిన కందాడి అంజిరెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మేడ్చల్ జిల్లా, కీసర మండలం రాంపల్లిదాయరలోని సర్వేనెంబర్ 457/1ఏ లో విస్తీర్ణం 2.17 ఎకరాల చెరువు భూమిని అక్రమంగా మట్టితో నింపి ప్రికాస్ట్ వాల్ నిర్మించి తన పొలంలోకి నీరు రాకుండా అదే గ్రామానికి చెందిన కందాడి వెంకట్‌రెడ్డి అనే రైతు అడ్డుకట్ట వేశాడని అన్నారు. ఆ వ్యక్తి మీద తగిన చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులో పోసిన మట్టిని తొలగించి చెరువును అభివృద్ధి చేయాలని కందాడి అంజిరెడ్డి కమీషనర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ధరణిలో సర్వేనంబర్ 457/1/ఆ లోని 2.17 ఎకరాల భూమికి సేల్ ట్రాన్స్‌క్షన్ కాకుండా బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని కోరారు. వానకాలంలో గ్రామాల నుంచి భారీ మొత్తంలో నీరు వస్తుందని, ఆ ల్యాండ్‌లో ప్రికాస్ట్ వేయడంతో చెరువులోకి వర్షపు నీరు రాకుండా అడ్డు తగులుతుందని పేర్కొన్నారు. చెరువులో పోసిన అక్రమ మట్టిని తొలగిస్తే చెరువు పూర్వ స్థితికి వచ్చి వర్షపు నీరు పూర్తిగా నిండి రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని అంజిరెడ్డి హైడ్రాలో చేసిన ఫిర్యాదు తెలిపారు. ఈ విషయంలో అధికారులు స్పందించి చెరువును కాపాడాలని కోరుతున్నారు.

దాయరకుంట చెరువులో ప్రీకాస్ట్‌ను ఏర్పాటు చేసిన దృశ్యం

విద్యార్థుల్లో గందరగోళం సృష్టించొద్దు

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 29 : 10వ తరగతి పరీక్షల గ్రేడింగ్ విధానంలో మార్పులు ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేయవద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పబ్లిక్ పరీక్షలకు 90